


18 వ వసంతంలోకి

సిటీ దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





శనివారం 4 జనవరి 2025 పేజీలు 12


## జలమండలి బోర్డుతో

# సీఎం సమావేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృూఎష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం మిగతా 2లో

- మౌలిక సదుపాయాల ప్రణాళికను రూపొందించాలని జలమండలి అధికారులను ఆదేశించిన సీఎం
- సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు.
- వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ
- హైదరాబాద్ మహానగరంలో వినియోగదారులకు సమర్ధవంతంగా మంచినీటి సరఫరా చేసే ప్రణాళికలపై చర్చ

## కరెంటు కష్టాలన్నింటికి ఇక చెక్

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో నెలకొన్న కరెంటు కష్టాల న్నింటికి చెక్ పెట్టబోతున్నామని స్థానిక ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఇందుకు గాను త్వరలోనే అవసరమైన ప్రదేశాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని,వీటి ఏర్పాటు కోసం అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు ఆయన చెప్పారు. శుక్రవారం ఆయన గౌతం నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎస్.ఈ. బ్రహ్మం, బీఆర్ఎస్ నాయకుల తో కలిసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్కాజిగిరి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరి ష్కరించేందుకు అదనంగా సబ్ స్టేషన్ల నిర్మాణం, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ కు మార్పిడి చేయాలని కోరు తూ, గతంలో తాను పలు మార్లు తమమ స్వయంగా అధికారులను కలిసి వినతి పత్రాలు అందచేయగా, వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాలు కావాలని అధికారులు కోరగా, నేటి పర్యటనలో గుర్తించడం జరిగింద న్నారు. నేరేడ్ మెట్ లో త్వరలోనే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభమవుతా యని, త్వరలో తాను భూమిపూజ చేయను న్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పనుల ప్రారంభానికి సహకరిస్తున్న అధికారులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కృూఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ అన్వర్ పాషా,ఏడీఈ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి ఎగ్జిబిషన్ ప్రారంభం

### పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, పిసిసి ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: నాంపల్లి ఎగ్జిబిషన్ గౌండ్‌లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా నుమాయిష్‌ను ప్రారంభి ంచారు. ఈ ప్రారంభోత్సవ వేడు కల్లో రాష్ట్ర మంత్రి,ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టి.పి.సి.సి. అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఎం.పి. ఎం. అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఏం.పి. వి.హనుమ ంత రావుతోపాటు మిగతా 2లో

## కాంగ్రెస్‌కి పుట్టగతులు ఉండవు : ఈటల

### - హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తున్నారు



హయత్ నగర్, మేజర్ న్యూస్: భవిష్యత్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగ తులు ఉండవని, ఆ పార్టీ నాయ కులు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తున్నారని మల్కా జిగిరి ఎంపీ ఈటల రాజేందర్రెడ్డి మండిపడ్డారు. హయత్ నగర్ డివిజన్ సిద్ది వినాయక నగర్, దత్తాత్రేయ కాలనీ, వసంత్ నగర్, పరిసరాల దాదాపు 10 కాలనీల భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ ఔట్లెట్, మన్సూరాబాద్ డివిజన్ లోని కోలన్ శివారెడ్డి నగర్ లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ కు ఔట్లెట్ కేవలం హయత్ నగర్ మదర్ డైరీ లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ కు కలపాల్సి ఉండగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఏనో సార్లు సంబంధిత మదర్ డైరీ అధికారులతో మాట్లాడినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పం దన లేకపోవడంతో శుక్రవారం ఎంపీ, హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి, రంగా రెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగా రెడ్డితో కలిసి స్వయంగా వారే మిగతా 2లో

# జలమండలి బోర్డుతో సీఎం సమావేశం

**మొదటి పేజి తరువాయి :**

ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు. మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :** పలువురు ఏమ్మెల్యేలు, ఏమ్మెల్సీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ నుమాయిష్‌ను ప్రారంభించి మాట్లాడుతూ జనవరి,1వ తేదిన లాంఛనంగా ప్రారంభం కావల్సిన నుమాయష్‌ను భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంవల్ల రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులపాటు సంతాప దినాలను ప్రకటించంవల్ల, నుమాయిష్‌ను జనవరి,3వ తేదిన ప్రారంభించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ఏగ్జిబిషన్ నిజానికి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెబుతుందని,ఈ ఏగ్జిబిషన్‌లో దేశంలోని అత్యధిక రాష్ట్రాలనులంచి చిన్నస్థాయి వ్యాపారులునుంచి హోల్‌సెల్ కంపెనీలుకూడ భాగస్వామ్యం కావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ నుమాయిష్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఇందులో అన్ని రకాలకు సంబంధించిన వస్తువులను అందుబాటులో ఉంటాయని,అందుకే ప్రతి ఏటా సందర్శకులు ఇక్కడి నుమాయిష్‌ను తిలకించేందుకు ఎంతో ఉత్సాహంతో ఏదురుచూస్తుంటారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ధరలో నుమాయిష ఉండడంల్ల,వీటిని తిలకించేందుకు దేశ వ్యాప్తంగా సందర్శకులు ఎంతో ఆనందంతో తిలకిస్తుంటారని సందర్శకులకు కావల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిండడంలో ఏగ్జిబిషన్ సోసైటీ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఏగ్జిబిషన్ కేవలం నుమాయిష్‌కే కాకుండా చేప ప్రసాదంకు,వివాహ వేడుకలకు, నిరుపేద,మధ్యతరగతి విద్యార్థినుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సోసైటీ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. సోసైటీ వారు కరీంనగర్,నిజామాబాద్ జిల్లాల్లోకూడ నూతనంగా విద్యార్థులకు ఉచితంగా విద్యా సంస్థలను ఏర్పాటుచేస్తే, ప్రభుత్వపరంగా తనవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం సోసైటీ తరపున రాష్ట్రంలో 20 విద్యాసంస్థలు నడుపుతుందని, త్వరలో ఈ సంస్థ 30 విద్యా సంస్థలను ఏర్పాటుచేసి,ఉచితంగా నిరుపేద విద్యార్థినులకు ఉన్నత విద్యను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,మాజీ ఏం.పి. వి. హనుమంత్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. టి.పి.సి.సి. అధ్యక్షులు ,ఏమ్మెల్సీ బి. మహేష్‌కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ ఏగ్జిబిషన్ సోసైటీ చేస్తున్న కృషి ఎంతో వర్ణించలేనిదని,ఈ సోసైటీ తరపున ఎన్నో విద్యాసంస్థలను నడపడంవల్ల ఎంతో మంది యువతకు నామమాత్రంగా ఉన్నత విద్యను అందించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. సోసైటీవారు తెలంగాణ రాష్ట్రంలోని మరికొన్ని మారుమూల ప్రాంతాల్లో విద్యా సంస్థలను ప్రారంభిస్తే, ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు తనవంతుకూడ పూర్తి కృషి చేసేందుకు పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు. ఏగ్జిబిషన్ సోసైటీకి సంబంధించిన విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థినులు నేడు ఎంతో ఉన్నతస్థాయికి ఏదిగినారని ఆయన గుర్తు చేశారు. నాడు ఇక్కడి ఏగ్జిబిషన్‌కు నెహ్రూ శ్రీకారంట్టగా, ఇందిరాగాంధీ హాయంలో ఎంతో పేరు,ప్రఖ్యాతలు నడించిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి, ఏగ్జిబిషన్ సోసైటీ అధ్యక్షులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రసంగిస్తూ,నాంపల్లి ఏగ్జిబిషన్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నుమాయిష్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఈ నుమాయిష్



కేవలం తెలంగాణ రాష్ట్రంకే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా విస్తరించిపోవడంతో, ఎంతో ఉత్సాహంతో నుమాయిష్‌లో స్టాళ్ళు ఏర్పాటు చేసుకునేందుకు వివిధ రాష్ట్రాలనుంచి స్టాళ్ళ నిర్వాహకులు విచ్చేస్తున్నారని ఆయన చెప్పారు. తమ నుమాయిష్‌లో కేవలం ఒక ప్రాంతానికే పరిమితం చేయకుండా దేశ వ్యాప్తంగా పరిమితం చేశామని, ప్రతి ఏటా లక్షలాది మంది సందర్శకులు ఎంతో ఉత్సాహంతో విచ్చేసి,నుమాయిష్‌ను తిలకిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,మాజీ ఏం.పి. వి. హనుమంత్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రారంభంలో ఏగ్జిబిషన్ సోసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి ప్రత్యేకంగా ఏగ్జిబిషన్ సోసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు,విద్యా సంస్థలద్వారా పేద,మధ్య తరగతి విద్యార్థులకు అందిస్తున్న పలు రకాల సేవా కార్యక్రమాల గురించి పూర్తి నివేదికను చదివి వినిపించారు. అనంతరం సోసైటీ అధ్యక్షులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డిలు,సోసైటీ ప్రతినిధి బృందంవారు ప్రత్యేకంగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి,ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏగ్జిబిషన్ సోసైటీ ప్రతినిధులు డి. మోహన్,కె. నిరంజన్,బి. ప్రభా శంకర్, వినయ్‌కుమార్,సురేష్ రాజ్, ఏగ్జిబిషన్ ఏకనామిక్ కమిటీ ప్రతినిధులు,మీడియా పి.ఆర్.ఓ. రవి యాదవ్‌తోపాటు వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు, ఇన్‌ఛార్జీలు,పలువురు కార్పొరేటర్లు,వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌కి పుట్టగతులు ఉండవు : ఈటల

**మొదటి పేజి తరువాయి :**

భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిశీలించి, వెంటనే మదర్ డైరీ చైర్మన్ మహేందర్ రెడ్డితో, ఎండీ కృష్ణతో ఫోన్ లో మాట్లాడి భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించామని, దీని ద్వారా 50 కాలనీల ప్రజలకు ఊరట కలుగనుందని చెప్పారు. ఎల్బీ నగర్ నియోజకవర్గం కొలను శివారెడ్డి నగర్ నుంచి మథర్ డైరీ మధ్యలో డ్రైనేజీ లింక్ కలపకపోవడం వల్ల చాలా ఏళ్ల నుంచి సమస్య ఉందని, జేసీపీ తెప్పించి దగ్గర ఉండి అడ్డుగా ఉన్న గోడ కూలగొట్టించి డ్రైనేజీ లింక్ కలిపేలా పనులు చేయించామని తెలిపారు. శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక అస్తవ్యతంగా ఉన్నాయన్నారు. బిల్లులు రావడంలేదని కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని, కోటి జనాభా ఉన్న ఈ నగరం ఇంత దారుణ దుస్థితిలో ఉందని తెలిపారు. గతంతో టెండర్లు అయిన పనుల బిల్లులు చెల్లించి తక్షణమే ఆ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కాగా, జీహెచ్ ఎంసీలో పని చేస్తున్న వారికి ఆరు నెలల వరకు బ్యాంక్ అప్పు ఇప్పిస్తామని చెప్తున్నారని, ఇది నగర అభివృద్ధికి తిరోగమన్నారు. ఈ పద్ధతి వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. కాంట్రాక్టర్ల మీటింగ్ పెట్టి వారికి బిల్లులు వస్తాయనే విశ్వాసం కలిపించండి అప్పుడే పనులు చేయగలుగుతారన్నారు. నగర మేయర్ పార్టీ మారిన తర్వాత అభివృద్ధిపై చర్చలే లేవని చెప్పారు. పాలకమండలి ప్రజల సమస్యలమీద చర్చించిన పాపానపోలేదని మండిపడ్డారు. అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవన్నారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు జీహెచ్ ఎంసీ పరిధిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల మీద సమావేశం పెట్టి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఎల్బీ నగర్ నుండి మల్కపూర్ వరకు నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. గోడలు కట్టి ఆర్వోబీ లు నిర్మిస్తే రెండు వైపులా మూసుకుపోతుందనీ నేను రిప్రసెంట్ చేశామని, హయత్ నగర్ దగ్గర ఒప్పుకున్నారన్నారు. కానీ పనామా దగ్గర ఇంకా క్లారిటీ రాలేదని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో తాగునీరు, లైట్లు, డ్రైనేజీ, రోడ్లు వెంటనే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకునేటప్పుడు రకరకాల చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని, కానీ కనీస వసతులు కల్పించడం లేదన్నారు. పాత పోచంపల్లి రోడ్డు.. కేంద్ర, రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో పాత పోచంపల్లి రోడ్డుకు అడ్డంగా గోడ పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. వ్యక్తిగతంగా పరిశీలించామని, ఆ శాఖల వారితో మాట్లాడి సమన్వయం చేసి దానిని కూడా పరిస్కరిస్తామన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో గొప్ప మెజారిటీతో గెలిపించారని, ఈ ప్రాంత ప్రజల సమస్య పరిష్కారమే నా నిరంతర ఎజెండా అన్నారు. ఇక్కడకి వందల సార్లు వచ్చామని, తమక కార్పొరేటర్లు, తాము మీకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణ సురేందర్ యాదవ్, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జీఎం శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం లు మాధవి, రాజగోపాల్, ఏఈ రాజు, బానుక మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు, పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వర్కల సత్యానారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యానారాయణ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ప్రత్యేకంగాకల్సి పూలబోకే అందజేసిఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టినికల్సి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా కార్యదర్శి ఆర్. మహేందర్,కోశాధికారి అహ్మద్ పాష,కార్యవర్గం ప్రతినిధులు మల్లికార్జున్,మురళిలుకూడ కల్సి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

# ఏఎన్ఎంల సమస్యలపై ఆరోగ్యశాఖ మంత్రికి ఏఐటీయూసీ వినతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో వెల్లడించిన పోస్టులకు అదనంగా పోస్టులను పెంచడం ద్వారా ఆరోగ్యశాఖలో గత 18 ఏండ్లుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు న్యాయం చేయడం అవుతుందని, ఎక్కువ మందికి ఉద్యోగం అవకాశం వస్తుందని ఏ ఐ టి సి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించి ఎక్కువ పోస్టులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర సెకండియర్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మంత్రికి వివరిస్తూ .. వయోపరిమితి వలన పరీక్షకు అర్హత లేని వారికి గతంలో ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ప్రకారం వీరికి 100% గ్యాస్ శాలరీ ఇవ్వాలని, 10 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ లను అమలు చేయాలని వారు కోరారు. మంత్రి స్పందిస్తూ, వీలైనన్ని ఎక్కువ పోస్టులను విడుదల చేయడానికి ప్రయత్నిస్తామని అధికారులతో రిపోర్టు తెప్పించుకొని ఖాళీ పోస్టులన్నింటిని నియమిస్తామని వారు యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షురాలు జే పద్మ, ప్రధాన కార్యదర్శి శ్యామల, సహాయ కార్యదర్శి తన్వీర్ సుల్తానా, సువర్ణ, సుమిత్ర, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతా రాజేశ్వరమ్మ సేవలు మరువలేము

## వైశ్య, రాజకీయ, కుల సంఘాలు, నర్సయ్యకు అండగా ఉంటాం



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ వైశ్య ప్రముఖులు, చింతా రాజేశ్వరమ్మ అకాల మరణం పట్ల రాష్ట్ర, హైదరాబాద్ నగరం లోని, వైశ్య సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నేతలు, పలు కుల సంఘాల నాయకులు, శుక్రవారం హౌజింగ్ బోర్డు లోని. ఆమె కుమారుడు చింతా. నర్సయ్యను పరామర్చించారు . సామాజిక స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనం అని రాజేశ్వరమ్మను కొనియాడారు. నేటి సమాజం, ఆమె నడిచిన దారిలో స్ఫూర్తి పొందాలని కోరారు. కార్యక్రమం లో డాక్టర్. గణేష్, దేవేందర్ రావు, మహేష్ గుప్తా, శంకర్ గుప్తా, నవీన్ యాదవ్, వుల్లూరు వెంకట. రాజేశ్వర్ రావు, పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి స్ఫూర్తి : వుల్లూరు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : నేటి సమాజానికి సావిత్రి భాయి పూలే ఆదర్శం గా నిలుస్తారని, భారత లోక్ దళ్ ( ఓం ప్రకాష్ చౌ తలా)పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం లో జరిగిన సావిత్రి వూలే జయంతి కార్యక్రమం లో, ఆమె చిత్ర ఫటానికి వూలమాలలు వేసిన అనంతరం వుల్లూరు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు, మహిళలకు విద్య ద్వారానే సమాజం గుర్తింపు నిస్తుందని, తమ డబ్బులతో అనేక విద్యాలయాలు నెలకొల్పి, సమాజం లోని ప్రజల చేత అనేక అవమానా లను చవిచుసిన సావిత్రి భాయి వూలే నేటి భావి భారత విద్యార్థుల కు స్ఫూర్తి గా నిలిచారని, పీవి కొనియాడారు. కార్పొరేట్, సంపన్న వర్గాలు విద్యాలయాలను నెలకొల్పి, దేశం పట్ల తమ నిబద్దతను నిరూపించుకోవాలని, వుల్లూరు కోరారు.

# చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే : తెల్ల హరికృష్ణ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయి వూలేనని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమం సంఘం బీసీ జర్నలిస్టు పోరం అధ్యక్షులు తెల్ల హరిక్ళాఎష్ణ కొనియాడారు. కూకట్ పల్లి సర్కిల్ శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి వూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరిక్ళాఎష్ణ మాట్లాడుతూ సావిత్రి భాయ్ వులే మార్గదర్శకత్వంలో భారత దేశ మహిళలు ప్రపంచంలోని అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని అన్నారు. అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి వూలే అని ఆయన అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళా లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి వూలే అని హరిక్ళాఎష్ణ పేర్కొన్నారు. ఎంపీ ఆర్. క్ళాఎష్ణయ్య ఎంతోకాలంగా సావిత్రిబాయి వూలే జన్మదినం రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యా రంగానికి చేసిన మొదటి మహిళ ఉపాధ్యాయులుగా సమాజంలో మహిళ విద్యా కొరకు అనేక సావిత్రిబాయి వూలే విద్యారంగానికి



ఎంతో క్ళాఎషి చేశారని అన్నారు. సావిత్రిబాయి వూలే జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్ళాఎతజ్ఞతలు తెలువు తెలువుతున్నట్లు అయిన అన్నారు. అనంతరం పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రాహుల్ ప్రదీప్, రవి, నిమ్మగళ్ళ అర్జున్, శ్రీనివాస్ చారి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విదార్థులు సావిత్రిబాయి పూలేను, ఆదర్శంగా తీసుకోవాలి : ఆచార్య రోజా రాణి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : నేటి యువత,సావిత్రి భాయిని, ఆమె భారత సమాజం పట్ల అట్టడుగు వర్గాల పేద పిల్లలకు, మహిళలు, బాలికల, విద్య కోసం వారి వ్ళాఎద్ధికోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆమె కు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు నివ్వడం హర్షనీయమని జీనేటిక్స్, బయోటెక్నాలజి, ఉస్మానియా యూనివర్ సిటీ, ఆచార్యులు. అనుమల్లి.రోజా రాణి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సావిత్రి భాయి వూలే 195వ వుట్టిన రోజు సందర్భంగా యూనివర్సిటీలో పలువురు పి ఎహె డీ పరిశోధక విద్యార్థులు వారి అధ్యాపకులు అయిన రోజా రాణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోజు మాట్లాడుతూ, సంవత్సరాలనుండి తన విద్యార్థులు ఇదే రోజు నన్ను సన్మానించడం కొనసాగుతోందని గుర్తు చేసుకున్నారు. నాటి మహిళలు విద్య ద్వారానే సామాజిక గుర్తింవు సాధిస్తారని,సావిత్రి, ఆమె భర్త జ్యోతి రావు వూలే సుమారు 29పాఠశాల లు నెలకొల్పి కుల, మతాలకు అతీతంగా విద్యా దానం చేసే క్రమంలో అనేక అవమానలను సావిత్రి ఎదుర్కొందని, రోజు గుర్తు చేశారు. అధికారికంగా తెలంగాణ ప్రభుత్వం. సావిత్రి భాయి వూలే జయంతిని నిర్వహించడం స్త్రీ జాతికి గర్వకారణ మని రోజా అన్నారు. నేటి సంపన్నులు ఆమె చేసిన, నిర్మించిన ప్రత్యేక పాఠశాలల ద్వారా, స్ఫూర్తి పొందాలని రోజరాణి విద్యార్థులకు సూచించారు. ఆనాటి అనగారిక సమాజం ఆమెపై, భౌతిక, మానసిక దాడులు చేసినా, ఆమె చివరి ఊపిరి వరకు అణగారిన పేదల కోసం తన భర్త మహాత్మా జ్యోతి రావ్ వూలె తో కలసి చదువు కోసం ఒక సామజిక పోరాటం చేశారని, ఆమె గుర్తు చేశారు. తెలంగాణా ప్రభుత్వం సావిత్రి భాయి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించినందుకు చాలా సంతోషం గా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పబ్బతి శ్రీక్ళాఎష్ణ, రమేష్, స్వాతి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, జగదీష్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్గరుండి శానిటేషన్ పని చేయిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాము




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ డివిజన్ శ్రీ క్ళాఎష్ణ నగర్ లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ కె.రాము శానిటేషన్ పై ప్రత్యేక ద్ళాఎష్టి పెట్టి దగ్గరుండి దోమలు రాకుండా మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు పలువురు అభినందించారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి, వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసామాజిక ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో విశ్వకర్మ నాయకులు హయత్‌నగర్‌లోని సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ మహిళల చదువుల కోసం నిరంతరం పాటు పడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి నిరంతరం కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి,సమాజంలో ఎన్నో అవరోధాలు, అవమానాలను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు వెళ్లిన సావిత్రిభాయి పూలే జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి దాయకమన్నారు. సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళలు చైతన్యవంతులుగా, విద్యావంతులుగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. నివాళ్లు అర్పించిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసాచారి, సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి బీసీ మహాసభ విజయవంతం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఇందిరాపార్కు వద్ద) నిర్వహించింది.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. కామారెడ్డి బీసీ డిక్లేరేషన్‌ను యధాతథంగా అమలు చేయాలని కవిత కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన పథకాలను కొనసాగించాలని కోరారు. జనగణనలో కులగణన దేశవ్యాప్తంగా కూడా జరగాలని కేంద్రప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు.బీసీ ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల హక్కులు, వారి డిమాండ్ల పరిష్కారం కోవాలని కోరారు. ప్రభుత్వం ఈ దిశగా కదలాలని సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చించేందుకు తాము సిద్ధమని ఛాలెంజ్ విసిరారు కవిత. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినతరువాతే స్థానిక ఎన్నికలకు రాష్ట్రప్రభుత్వం వెళ్ళాలని ఎమ్మెల్సీ కవిత డి మాండ్ చేసారు.ఎస్సీ ,ఎస్టీ,మైనార్టీలు బీసీలకు మద్దతుగా నిలవాలని ఐక్యపోరాటాలు చేయాలని ఆమె సూచించారు. తెలంగాణజాగృతి రాష్ట్రప్రధానకార్యదర్శి నవీనా చారి సభను ప్రారంభించారు.మానుకోట ప్రసాద్ కళాబృందం బీసీ చైతన్యగీతాలను ఆలపించి సందడి చేసారు. ముషీరాబా నియోజకవర్గం పరిధిలో ఈ సభ జరగడంతో స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ తరఫున యువ నేత ముఠాజయసింహా,స్థానిక బీఆర్ఎ స్నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సతీశ్‌గౌడ్, అనంతుల ప్రశాంత్,కృష్ణమాచారి (విశ్వకర్మ) ,కొప్పు శ్రీనివాస్ యాదవ్,గడ్డం శ్రీనివాస్ యాదవ్,దత్తా త్రేయఓయూ, కే.యా దగిరి ముది రాజ్, శివశంకర్(సభాధ్యక్షుడు),పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, ముదిరాజ్, యాదవ్, ఎంబీసీ , రజక తదితర సామాజిక వర్గాల నేతలు, అన్ని యూనివర్సిటీల విద్యార్థినేతలు, జాగృతి,బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్ని జిల్లాల నుండి బీఆర్ఎస్ ,జాగృతి నేతలు పాల్గొన్నారు. ఆయా కులసంఘాలు తమ అపరిష్కృత డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘాల నేతలు డిమాండ్ చేసారు.కులగణన రిపోర్టును సమగ్రంగా బైటపెట్టాలని బీసీ నేతలు కోరారు.బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న నిర్ణయం కాంగ్రెస్‌పార్టీ వైఖరైతే విధివిధానలను వెంటనే ప్రకటించాలని, కేవలం రేవంత్‌రెడ్డి నిర్ణయమైతే వెంటనే అమలు చేయాలని కోరారు.సీఎం గా రేవంత్‌రెడ్డి కొనసాగటం కష్టమని, ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ పై కేసులు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయిత్నాలను నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై చేస్తున్న ఆరోపణలలో వాస్తవాలు లేవన్నారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.గురుకులయాల్లో 60మందికి పైగా విద్యార్థులు చనిపోయారని వారి మృతికి కారణమైన బాధ్యులపట్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదని నేతలు ఆరోపించారు. సుమారు 2వేలకు పైగా ప్రజలు పాల్గొన్నారు. భారీ జనసమీకరణ జరిగింది. నేతల ప్రసంగాలు కాస్తా బోర్ కొట్టించడంతో , మరో వైపు ఆకలితో కార్యకర్తలు మధ్యాహ్నం 1నుండి తిరుగుముఖం పట్టడం జరిగింది. భోజనసదుపాయం లేకపోవడంతో ప్రజలు కాస్తా ఇబ్బంది పడ్డారు. 3గం.కు పూర్తికావాల్సిన సభ 4వరకు కొనసాగింది. మొత్తంగా బీసీ మహాసభ విజయవంతం అయ్యిందని చెప్పవచ్చు

# సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ





దినోత్సవంను మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు కార్పొరేటర్ శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ. .సావిత్రిబాయి పూలె ఆశయాల సాధనకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృాఎద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని ఆమె త్యాగానికి, కృాఎషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఆదేశాల మేరకు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యా య దినోత్స వంగా ఏటా జరువుకోవాలని కార్పొరేటర్ గారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహిత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎంపిపిఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, వేణు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, షఫీ, ఎం కొండల్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో.. కొత్త ఉత్సాహంతో.. పని చేయాలి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి కార్యకర్త కొత్త ఏడాదిలో.. కొత్త ఉత్సాహంతో.. చురుకు గా పని చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంతరావు సూచించారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనతో పాటు మెదక్ శాసన సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పూలబొకేలు అందచేసి, శాలువాతో ఘనంగా సన్మానించి 2015 నూతన సంవత్స రం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..తెలంగాణలో నియంతృాఎత్వ పాలనకు చరమగీతం పాడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏడాది పాలన విజయవంతంగా ముగిసిందన్నారు. ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంచలంచెలుగా అమలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు చేసే కువిమర్శలు పట్టించుకోకుండా ప్రజల సమస్యలను తన దృాఎష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందేలా ప్రతి కార్యకర్త చొరవ చూపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు, మల్కాజిగిరి



నియోజకవర్గం ప్రజలు అందరికీ మైనంపల్లి హన్మంతరావు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త ఏడాది ప్రతి ఒక్కరికి ఆనందంగా, విజయవంతంగా గడవా లని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి 138 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పోతుల ఉమా మహేశ్వరి వినోద్ యాదవ్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు మంద భాస్కర్, వెంకటేష్ సలీం, హరీష్ , నరసింగ్ రావు, భీమ్ రాజ్, మహిళా నాయకురాలు భాగ్యరాణి, జాన్ బీ, కాశింబి, కాలనీ అధ్యక్షులు రాజారెడ్డి , శివాజీ , వెంకట్ రావు తదితరు లు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబీ రాజు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామ శేషగిరి రావు, అడ్మిన్ ఆఫీసర్ శ్రీధర్, అధ్యాపకలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆళ్ల రామకృష్ణకు సత్కారం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఓయూ ఆర్ట్స్ కాలేజీలో సావిత్రీబాయి పూలే జయంతి సభ జరిగింది. అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. ఆర్.బాలలక్ష్మీగౌడ్ తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు, డా.గుమ్మడి వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్, ఎం.బాలలత, ఖలీదా ప్రవీణ, టీ.చిరంజీవులు, ఓయూ ప్రిన్సిపాల్ ఆచార్య కాసీం, ఆచార్య ఉపేందర్, లతమాదిగ,పరుశురాం, శ్రీకాంత్,మమత, ప్రవీణ్, సింధు..తదితరులు పాల్గొన్నారు.ఈవేడుకలో నేషినల్ ఓబీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షుడు ఆళ్లరామకృష్ణ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆళ్లను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యే మాగంటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### –తెలియజేసిన మధురానగర్ సంక్షేమ సమితి నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మధురానగర్ సంక్షేమ సమితి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యేను స్వయంగా కలిసి 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మధురానగర్ సంక్షేమ సమితి ప్రస్తుత అధ్యక్షులు మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి.హనుమంతరావు, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.

# చిత్రపురి సొసైటీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలి

▶▶ సొసైటీ అవినీతి కమిటీ సభ్యత్వాలు రద్దు చేసి, వారి ఆస్తులు జప్తు చేయాలి

▶▶ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ ఖాజాగూడ , చిత్ర పురి కాలనీ సొసైటీ అవినీతి కమిటీ సభ్యత్వాలు రద్దు చేసి వారి ఆస్తులు జప్తు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. తెలుగు సిని వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అక్రమాలు తెలుసుకొని శుక్రవారం చిత్ర పురి కాలనీ ని సందర్శించి కమిటీ నేతలు అక్రమంగా అమ్ముకున్న భూములను, ప్లాట్ లను డాక్టర్ దిడ్డి సుధాకర్ పార్టీ నేతలతో కలిసి పరిశీలించి, బాధితుల నుండి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... సినీ కార్మికులు ఇళ్ళు, ప్లాట్ లు కోసం విడతల వారి డబ్బు చెల్లిస్తే, వారికి ఇవ్వకుండా మరొకరికి అక్రమంగా అమ్ముకోవడం దుర్మార్గమన్నారు. చిత్రపురి అవినీతి కమిటీకి సపోర్ట్ చేస్తున్న కో ఆపరేటివ్ అధికారులను సస్పెండ్ చేసి, ఆఫిషల్ ఫైవ్ మెన్ కమిటీ కాకుండా అడ్ హాక్ కమిటీ ని ప్రభుత్వమే నియమించాలని కోరారు. అంతేకాకుండా చిత్ర పురి సొసైటీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని అయన డిమాండ్ చేసారు. అన్యాయానికి గురైన వందలాది సినీ కార్మికుల భాధితుల పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందన్నారు .వారు చేస్తున్న పోరాటానికి మద్దతుగా జనవరి 6 న హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఆమ్ ఆద్మీ పార్టీ అఖిల పక్ష రౌండ్ టేబిల్ సమావేశం నిర్వహిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత మద్దినేని రమేష్, ఆప్ యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, మహిళా విభాగం అధ్యక్షులు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్ విభాగం అధ్యక్షులు లక్ష్మ నాయుడు, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ కోసం శ్రమించిన, సిఎం రేవంత్ రెడ్డికి అభినందనలు పాతూరి సుధాకర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉత్తర తెలంగాణ ముఖద్వారం మేడ్చల్, షామీర్ పేట్, మెట్రో రైల్ నిర్మాణం కై, మెట్రో ఎండికి ప్రభుత్వం పరంగా సుముకత ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భారతీయ జనతా పార్టీ, తెలంగాణ రాష్ట్ర, సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా సాధన సమితి కన్వీనర్. పాతూరి సుధాకర్ రెడ్డి. హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, మెట్రో విషయంలో, కేంద్రం ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకరిస్తున్న పార్లమెంట్ఈ సభ్యులు, ఈటెల రాజేందర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలువుతున్నామన్నారు. 2016 మేడ్చల్ జిల్లా ఏర్పాటు నుండి మేడ్చల్ నగరానికి, ఘట్కేసర్ వరకు మెట్రో రైల్ రావాలని మేడ్చల్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. మేడ్చల్ చేశారు. మెట్రో రైల్ మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణకు ముఖద్వారం దాదావు 15 జిల్లాల ప్రజలకు వాణిజ్య వ్యాపార విద్య పరంగా నివాసమైన కేంద్ర మైన మేడ్చల్ ప్రాంతానికి ప్రభుత్వ విద్య యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, అన్నీ రకాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేసారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి మురళీధర్ గుప్తా మాజీ సర్పంచ్ కొండా ఆంజనేయులు బీజేపీ పట్టణ అధ్యక్షులు జాకెట్ల ప్రేమ దాస పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో మురుగునీటి సమస్య పరిష్కరిస్తా

## -మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాన ని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆయన,స్థానికులను కలిసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్ట్రీట్ నెంబర్ 2 లో నాలా పైకప్పు (స్లాబ్) తొలగించి, మరల నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తున్నారని స్థానికులు తెలిపారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి తమ కాలనీలోని 1,2, 3 వీధులలో ఉన్నటువంటి ఇళ్లలోకి మురుగు నీరు చేరి తామంతా తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నామని కాలనీ వాసులు వాపోయారు. దీనికి సానుకూలంగా స్పందించిన జగదీష్ గౌడ్ మాట్లాడుతూ...ఈనాలా సమస్యను మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్, డి.ఈ ల దృష్టికి తీసు కుని వెళ్లి, వారి సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జయసింహ, జాకోబ్, కమల్, విశ్వ నాథం, జమాల్, అనిత, వుప్పమ్మ, స్వాతి ,ఏమినా, సూర్యమని, మణెమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం అనాధులతో గడిపిన శ్రీ నవ్య నిర్మాణ్ ఫౌండేషన్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సామాజిక సేవే లక్ష్యంగా నూతన సంవత్సరం లో జూబ్లీహిల్స్ కేంద్రం గా ప్రారంభమైన శ్రీ నవ్య నిర్మాణ్ ఫౌండేషన్ సభ్యులు కొత్తపేట అనాథ ఆశ్రమం కి వెళ్లి అనాధులతో గడిపారు. ఈ సందర్భంగా సభ్యులు చిన్నారులతో మాట్లాడి, వారికి ధైర్యాన్ని అందించారు. ఆశ్రమానికి అవసరమగు నిత్యావసర సరుకులు, బిస్కట్స్, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధులు స్వప్న, సరస్వతి,హరి గౌడ్, గోపాల్ నాయుడు, మౌలాలి,వరలక్ష్మి, సంతోషి, శైలేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు సరూర్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిరుపమాన సేవలను నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత ఆధునిక భారత సమాజంపైన ఎంతైనా ఉందన్నారు.భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి 3 ను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం ఉపాధ్యాయ లోకానికి గర్వకారణం అన్నారు. సరూర్నగర్ హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వసంత కుమారి మాట్లాడుతూ నాడు ఆమె మహిళలకు ఇచ్చిన స్ఫూర్తితోనే నేడు అన్ని రంగాలలో అగ్రగామిగా రాణిస్తూ స్త్రీ జాతి ఎందులో తక్కువ కాదని నిరూపిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి. అరుణాదేవి, ఎస్. భాగ్యలక్ష్మి, పి. కవిత, బి. అరుణ, ఎం.వి.వి స్వర్ణలత, కె . ఉమా దేవి, పి. విజయశ్రీ, జి. మరియమ్మ, ఏ. మంజుల, ఎం. శోభారాణి, ఎం. యశోధర, కె. లలిత, రోజారామలక్ష్మి, జి. భాగ్యమ్మ, జి.పద్మ, ఏ.లలిత, ఎస్. ఇందిర, వి.సునీతా దేవి, వై.మాధవలక్ష్మి, ఎం.సుజాత, డి. రాధ, ఏ. రాధ, టీ.సాయి సరిత, ఎం. రమాదేవి, ఆర్. శేఖర్ రెడ్డి, సి.బాలనరేందర్, జి.సత్యనారాయణ, డాక్టర్ రామచంద్రుడు, ఎస్.మధుసూదన్ గౌడ్, ఎన్. నారాయణ, పి. వెంకటేష్, ఏ. భాస్కర్, పి. వెంకటేష్, ఏ. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నేత రొయ్యల కృష్ణ మూర్తికి ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో (ఈస్ట్) ని సూర్యోదయ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్ లో సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి పెద్దకర్మ జరిగింది. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ,వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మానికి హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ..చిన్న వయసులోనే సీపీఐ నేత రొయ్యల కృష్ణమూర్తి కన్నుమూ యడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా మృఎతుని కుటుంబా నికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి. సంతోష్ కుమార్ ఉదుత నవీన్, ధనుంజయ,వెంకటేష్ ముదిరాజ్, వినాయక్ నగర్ డివి జన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, బీసీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐల య్య, జనసేన నేత రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి నివాళులర్పించిన ఐద్వా మహిళా సంఘం

## మండల అధ్యక్షురాలు జి. సుగుణ ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బాలానగర్ మండలం లోని రాజుకాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రి భా పూలే 194 జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు జి. సుగుణ, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బడికే పోకుండా భర్త అయిన మహాత్మా జ్యోతి భా పూలే తన భార్య అయిన సావిత్రి భాయీ పూలే కీ విద్య ను నేర్పిన మహాత్ముడు సావిత్రి భా పూలే చదువు నేర్చుకొని మొట్టమొదటి మహిళా అని అన్నారు. ఉపాధ్యాయులుగా కుల, మతాలు లేని శాస్త్రీయ సమాజం కోసం కృషి చేయడమే ఆ చదువుల తల్లికి నిజమైన నివాళి అని అన్నారు. తల్లులకు చదువు వస్తే తమ పిల్లలకు వారే చదువు చెబుతారు అని అన్నారు.
మనకు సేవా రంగం అనగానే ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా గుర్తుకు వస్తారు అని అన్నారు. వారి స్థాయిలో, వారి కంటే ముందుగానే సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారన్నారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారని. ఆమె తన తొమ్మిదవ ఏటనే పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగింది అన్నారు. నిరక్షరాస్యులైన ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో వారి వద్దనే విద్యనభ్యసించి, విద్యావంతురాలు అయిందన్నారు.
కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె వయసు కేవలం 18 ఏళ్ళు మాత్రమే అని అన్నారు. జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారు. స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని అన్నారు. అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి అని అన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలి : జూపాక సుభద్ర

## అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళలు విద్య, రాజకీయ రంగాలలో ముందు వరసలో ఉండాలని సామాజిక కార్యకర్త, రచయిత్ర జూపాక సుభద్ర అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్ లోని డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయ మహిళాభివృాఎద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యం లో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై స్త్రీ అస్తిత్వవాద స్ఫూర్తి సావిత్రీబాయి పూలేఅనే అంశంపై ప్రసంగించారు. మహిళల హక్కులను పరిరక్షించడం, రాజకీయ ప్రాతినిధ్యం మొదలు కొని అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల దే నని పేర్కొన్నారు. మహిళ లకు అన్యాయం జరిగితే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన బాధ్యత కూడా మహిళలు, మహిళ సంఘాల పైన ఉందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ఆచార్య వుష్పా ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో స్త్రీని మించిన మహా శక్తి ఏదీ లేదని, స్త్రీ లేకపోతే ఈ సృా ఎష్టి లేదన్నారు. మహిళల సాధికారత, అభ్యున్నతి, వివక్ష నిర్మూలన పై తమ విశ్వవిద్యాలయం ద్వారా పాఠ్యాంశాలను అందిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ మహిళా అభివృాఎద్ధి, విస్తరణ కేంద్రం ఇంచార్జ్, డా. జి. మేరీ సునంద కార్యక్రమం నిర్వహణ, ఆవశ్యకతను వివరించారు. కళల విభాగ డీన్ ప్రొ.కె. రాణి రజిత మాధురి, పలు విభాగాల డైరెక్టర్స్, డీన్స్, అన్ని విభాగాల అధిపతులు,విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే కు నివాళి : సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.యల్.విజయ కృాఎష్ణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.వుష్పా చక్రపాణి, మహిళా అభివృాఎద్ధి విస్తరణ కేంద్ర ఇంచార్జ్ ప్రొ. జి.మేరీ సునంద; డైరెక్టర్లు ప్రొ.ఐ.ఆనంద్ పవర్; ప్రొ. వడ్డానం శ్రీనివాస్, డా. పల్లవి కబ్డే, ప్రొ. చంద్రకళ, డా.ఎన్.రజనీ, డా.వై.వెంకటేశ్వర్లు, డా. ఏ.రమా దేవి, పలు విభాగాల అధిపతులు, డీన్స్, బోధన బోదనేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి దాయకం – రవీందర్ యాదవ్

మియాపూర్,మేజర్ న్యూస్ : మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను, ఆమె సేవలను కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి వునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ఎంతో కృాఎషి చేశారన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె నెలకొల్పారని గుర్తు చేశారు. విద్యతోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వెల్లడించారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా, స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని తెలిపారు. ఆనాడే వితంతు వివాహాలు జరిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆమె పోరాట పటిమ నేటి యువతకు ఆచరణీయమన్నారు.



సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు విద్యలో రాణించాలని రవీందర్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలొ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు,బాబు మెహన్ మల్లేష్, యాదగిరి,దేవరాజ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు

- సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం
- కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సావిత్రిబాయి పూలే జయంతినీ పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 18, మల్లికార్జున్ నగర్ లలో స్థానికులు వేడుకల జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్, సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ తో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, విద్యతోనే వనిత అభివృాఎద్ధి సాధ్యమని,ఆదునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్ర వుటల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వీరవనితగా కీర్తి గడించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రి భాయి పూలే గౌరవార్థం, ఆవిడ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి ఆమె కీర్తిని ఆకాశమంత ఎత్తున నిలిపారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యం గౌడ్ , యాదగిరి సుతారి, జాకీ హుస్సేన్, సర్ఫరాజ్, మల్లేష్, ప్రియ రాజ్, సంజీవ్ రెడ్డి, రమేష్, శివ, హితేష్, సందీప్, కొండయ్య, శేఖర్, వురుషోత్తం, ఆదర్శ్, సుధాకర్, అంజన్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం శివ సాయి కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ జితేంద్రనాథ్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : 30 లక్షల వ్యయంతో 227 మీటర్ల పొడవునా భూగర్భ మురుగునిటీ పారుదల పైప్ లైన్ పనులు మ్యాన్ హోల్స్తో సహా మొత్తం 227 మీటర్ల పొడవుతో సి. సి. రోడ్డు పనులను చేపడుతున్నందున శుక్రవారం శివసాయి కాలనీని లోపనులను అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజలు కచ్చా రోడ్డు, మురుగు నీటి సమస్యలతో చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్కాజగిరి మాజీ ఎం. ఎల్. ఏ.,మైనంపల్లి చొరవ చూపి సమస్యను స్వయంగా పరిష్కరించి రోడ్డు మంజూరు చేయించారని తెలిపారు.. ఇంజనీరింగ్ అధికారులు రవళి, ఏ. ఈ., సిబ్బంది. రెసిడెన్సీయల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జగన్ – ప్రెసిడెంట్, చందు, నాగరాజు – సెక్ట్, మయూర్, లక్ష్మీకాంత్. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్గౌడ్, విష్ణు, వెంకటేశ్, నవీన్, సుదర్శన్, వెంకటేశ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శనం హన్మాండ్లు స్మారక సాహితీ పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సుదర్శనం హన్మాండ్లు స్మారక సాహితీపురస్కారాలను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు. డా.నందిని సిధారెడ్డి(తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు), డా.అమ్మంగి వేణుగోపాల్, డా.నాళేశ్వరం శంకరం, కందుకూరి సంపత్ కుమార్, పెద్దూరి వెంకటదాసు, మాడిశెట్టి గోపాల్,గాజుల శ్యామ్ ప్రసాద్‌లాల్ అతిథులుగా పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలు–తంగిరాల చక్రవర్తి, గజవెల్లి దశరథరామయ్య, ఎన్వీరఘువీర్ ప్రతాప్‌లకు పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు. సమైక్యసాహితీ –మాడిశెట్టి గోపాల్(అధ్యక్షులు), కేఎస్ అనంతాచార్య (కార్యదర్శి),పురస్కార కమిటీ కన్వీనర్ వేణుశ్రీ సుదర్శనం, మరళీమనోహరాచారి కో కన్వీనర్..కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# బీసీ మహాసభకు విశ్వకర్మల సంఘీభావం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీసీ మహాసభను తెలంగాణజాగృతి ధర్నాచౌక్‌లో నిర్వహించింది. తెలంగాణ విశ్వకర్మ నేతలు కృష్ణమాచారి నేతృత్వంలో ధర్నాకు సంఘీభావంగా భారీగా తరలి వచ్చారు. ఎల్‌బీ నగర్ నుండి పెద్ద ఎత్తున జై విశ్వకర్మ అంటూ జెండాలతో తరలి వచ్చారు కవితకు సంఘీభావం తెలిపారు. విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని, ఫెడరేషన్,కార్పొరేషన్లు ఏర్పాటు చేసి పాటకమండళ్ళు, విధులు,నిధులు కెటాయించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి ఆత్మగౌరవ భవనానికి స్థలం కెటాయించి గౌరవించిందన్నారు

# పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని దీనిని వారు సద్విని యోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులకు మంజూరైన ఎల్ ఓసీ పత్రాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. వీరిలో నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన ఆర్. నవ్యకు రూ 1,15,000, ప్రియదర్శినికి రూ 2,25,000 మంజూరైనాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావు ల అంజయ్య, జీకే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 5న రాగ నాట్యాలయ ' సంక్రాంతి సంబరాలు'



త్యాగరాయగానసభలో ఈనెల 5న ఆదివారం ఉదయం 8గం–12గం.లవరకు రాగనాట్యాలయ సంస్థ డైరెక్టర్ నృత్యగురువు రంజని ఆధ్వర్యంలో 15వ వేడుకను నిర్వహిస్తుంది. 'సంక్రాంతి సంబరాలు 2025' నిర్వహిస్తు న్నారు. సంగీత ,నృత్యపోటీలను నిర్వహిస్తున్నారు. కథక్ నాట్యాచార్య డాక్టర్ పండిట్ అంజు బాబు,డా.శంకర్ రామిశెట్టి( మాజీ అసిస్టెంట్ కమిషనర్ కేవీఎస్) ,ఎన్. చంద్రమౌళి(కేవీ భువనగిరి), అనిల్ (తబలామాస్టర్) అతిథులుగా పాల్గొంటున్నారు. మోహ న్ క్రిష్ణ వ్యాఖ్యానం అందిస్తున్నారు. కీర్తన, యశస్వీ–కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

**ః ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# మహిళా జాతిని మేల్కొల్పిన చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే

## –టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రి పూలే అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం నాగోల్ కృాఎష్ణవేణి స్కూల్ లో జరిగిన సావిత్రి బాయి జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్ర, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి కుల వ్యవస్థకు, పితృాఎస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృాఎశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా విశ్వసించిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్య ,కన్వీనర్ మద్దెల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పగడాల ఎల్లయ్య ,ఉపాధ్యక్షులు శ్రీను ,గ్రేటర్ అధ్యక్షుడు కుంచాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ,పగడాల లక్ష్మణ్, పెయింట్ అసోసియేషన్ డి వెంకటేష్, కే లాలు, లక్ష్మయ్య ,వెంకటేష్, కృాఎష్ణవేణి స్కూల్ విద్యార్థులు టీచర్స్ ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ లోని సిటీకేఫ్ చౌరస్తా వద్ద శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు డివిజన్ అధ్యక్షుడు నగరి దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మలక్పేట్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు నాగరి దాస్ మాట్లాడుతూ పూణే లో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు.కుల వ్యవస్థకు, పితృా ఎస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృాఎశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారు.భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కోట్ల లడ్డు పటేల్, శశి యాదవ్, శ్రీరాములు,దేవి, సరోజ, అలివేలు, ఇందిర శంకర్ మరియు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృాఎషి చేస్తున్నారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు తెలంగాణ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో యూఎస్ఏ క్రికెట్ బోర్డ్ చైర్మన్ వేణు రెడ్డి సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కప్పు పేరుతో గ్రామీణ మండల జిల్లా స్థాయి పోటీలను మార్చి, ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా క్రీడల్లో రాణించిన వారిని స్పోర్ట్స్ అకాడమీ ద్వారా ఎంపిక చేసి జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అకాడమిక్ విద్యలో వెయిటేజ్ మార్క్ లను కలిపేందుకు కృాఎషి చేస్తామన్నారు. ప్రస్తుతం పాఠశాలల వరకు ఉన్న స్పోర్ట్స్ను ఉన్నత విద్య వరకు పొడిగిస్తామన్నారు. స్పోర్ట్స్ కోటాలో పారా ఒలంపిక్స్లో కాన్సెప్ట్ పథకం సాధించిన దీప్తి జీవాంజికి రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్ 2 ఉద్యోగాన్ని కల్పించి 500 గజాల స్థలాన్ని ఇవ్వడం జరిగిందని వివరించారు. వచ్చే ఆకాడమీ కల్లా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయిన్నారు.ఏ రాష్ట్రంలో కూడాలేని విధంగా 370కోట్ల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీకి ప్రభుతం కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా యు.ఎస్.ఎ క్రికెట్ బోర్డు చైర్మన్ వేణురెడ్డిని అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వేణురెడ్డిమాట్లాడుతూ... దశాబ్దాలుగా క్రికెట్ ను అమెరికా ప్రోత్సహిస్తుందన్నారు. కానీ సౌకర్యాల లేమివల్ల అవకాశాలు రాలేదన్నారు. బీసీసీఐతో కలిసి పని చేస్తామన్నారు. అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో అమెరికా గెలుపొందాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఈశ్వర్ రెడ్డి,రామ్ రెడ్డి, ఎన్నారై బాసి రెడ్డి, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి (ముజీబ్) ఎం ఎస్ హుసేని, సినీ నటుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నృత్యగురువు, గాయని బీకే అపర్ణకు ఆత్మీయ సత్కారం

ముషీరాబాద్,మేజర్న్యూస్ ःరేవతి ఆర్ట్స్ అన్నమయ్య స్వరవాహిని ఆధ్వర్యంలో మల్లాది ఉష బృందంచే అన్నమయ్య కీర్తనలు–గానం త్యాగరాయగానసభలో సాగింది. ముఖ్యఅతిథిగా వంశీరామరాజు, సీహెచ్త్రినాథ్రావు హాజరుకాగా శ్రీమాతా సద్గురు మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ ఛైర్పర్సన్ బీకే అపర్ణ ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. బీకే అపర్ణను వంశీరామరాజు, త్రినాథరావు రేవతి ఆర్ట్స్ అన్నమయ్య స్వరవాహిని అధ్యక్షురాలు పత్తిపాక రేవతిలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ రేవతి చేస్తున్న కళాసేవను అభినందించారు.నూతన సంవత్సరంలో రేవతి ఆర్ట్స్ వేదికపై సత్కారం పొందడం ఆనందంగా వుందని అపర్ణపేర్కొన్నారు.



# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్), మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేశ్బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలైన అంటరానితనం, స్త్రీ విద్య నిరాకరణ, కుల, మతపరమైన అవరోధాలన్నింటినీ దాటుకుని తాను విద్య నేర్చుకున్నారని తెలిపారు. సమాజంలోని విద్యకు దూరంగా ఉన్న దళిత, బలహీన వర్గాల మహిళలకు విద్యను నేర్పి, పాఠశాలలను స్థాపించి, సమాజ మార్పునకు ఎంతో కృాఎషి చేశారన్నారు. ఆమె జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డా.ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా. అపర్ణ చతుర్వేది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఈ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఫిజికల్ డైరెక్టర్ డా. అనిత, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# సావిత్రిబాయి పూలేకు నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పేద వర్గాలకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పారంద స్వామి, జోరల నాగభూషణం, ముత్యం శ్రీకాంత్, పిట్టల జంగం ముదిరాజు, దాసరి ముని, శ్రీధర్ ముదిరాజు, క్యా దాస్ సతీష్ మహారాజ్, మార్కండేయనేత, శివరాత్రి మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న శంభీపూర్ క్రిష్ణ




దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల నామా సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టాయిశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంభీపూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమన్వయంతో మహానగరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

● నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ● మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, కార్పొరేటర్లు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరాభివృాఎద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. న్యూ ఇయర్ ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి వివిధ విభాగాల అధికారులు, జోనల్ కమిషనర్లు, కార్పొరేటర్లు శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ 2025 నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగర అభివృాఎద్ధికి ప్రజలు, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మరింత నిబద్ధతతో కృాషి చేస్తామని అన్నారు. నగరాన్ని అభివృాఎద్ధి పథంలో తీసుకువెళ్ళడానికి అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నగర అభివృాఎద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ జీహెచ్ఎంసీ ప్రజల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తుందన్నారు. ప్రజల సహకారంతో హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే అతిపెద్ద నగరంగా అభివృాఎద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని మేయర్ అన్నారు. మేయర్ ను కలిసిన వారిలో జీహెచ్ఎంసీ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, జోనల్, డిప్యూటీ కమిషనర్లు, కార్పొరేటర్లు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమ బిడ్డ దరువు అంజన్నకు నంది అవార్డు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్నను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృాఎష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని అన్నారు. నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృాఎష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృాఎషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు. దరువు అంజన్నతో కలిసి తాను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృాఎతిక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. తదనంతరం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారథ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఐక్యత ద్వారానే యాదవుల అభివృాఎద్ధి జరుగుతుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శుక్రవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన అల్ ఇండియా యాదవ మహాసభ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు. పాండవుల పక్షాన ధర్మం, న్యాయం ఉండటం వల్లనే శ్రీకృాఎష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని, యాదవులు కూడ శ్రీకృాఎష్ణుని మార్గంలో పయనించి దేశం, సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, ఐలేష్ యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## ఖైరతాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సావిత్రీబాయ్ పూలే గారి 194వ జయంతి పురస్కరించుకొని ఖైరతాబాద్ లైబ్రరీ దగ్గర ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గంగాధర్ యాదవ్, మంత్రి సచిదేవ్, రాకేష్ ముదిరాజ్, మనుక శ్రీకాంత్ యాదవ్, విశాల్ బాబు ల ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సావిత్రీబాయ్ పూలే త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, ఆమె చేసిన విప్లవాత్మక కృాఎషిని గుర్తు చేస్తూ కార్యక్రమంలో నేతలు మాట్లాడారు. మహిళా విద్య, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం అందరికీ ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సందీప్ రాజ్ , మంగలారపు మహేష్ యాదవ్ , సింగారి రాజకుమార్ , కేశవ్ , వెంకటేష్ యాదవ్ , రతన్ , గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సావిత్రీబాయ్ పూలే గారి జయంతిని ఘనంగా నిర్వహించారు.

# సావిత్రిబాయి ఫూలే సేవలు మరవలేనివి : విఠల్ నాయక్



కాప్రా,మేజర్ న్యూస్..తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలె దేశానికి చేసిన సేవలు మరవలేరని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కాప్రా గాంధీనగర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో నిర్వహించిన 194వ సావిత్రి భాయి పూలె జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హజరై అమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయి పూలె అభ్యుదయ పోరాటఫలమే దేశ మహిళలకు విధ్యానభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు,రాఘవేంద్ర, దయానంద్, వేణుమాదవ్,అంజమ్మ,మంజుల,రమా,శ్రీవల్లి,కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, తన్నీరు శ్రీహరి,బాలయ్య,బాబురావు,సంతోష్ చారి తదితరులు పాల్గోన్నారు.

# సావిత్రిబాయి ఫూలే సేవలు అజరామరం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చదువుల తల్లి సావిత్రి బాయి పూలే సేవలు అజరామరం అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే 194 జయంతి పురస్కరించుకుని గౌతంనగర్ లోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి అణగారిన వర్గాల విద్య కోసం కృాఎషి చేశారన్నారు. సతీ సహగమ నం లాంటి సాంఘీక దురాచారం, బాల్య వివా హాలు లేని సమాజం కోసం పోరాడిన యోధు రాలు సావిత్రిబాయిపూలే అని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆమె గొప్ప రచయిత్ర, ఉపాధ్యాయిని, గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. దేశంలోనే ఆమె మొదటి ఉపాధ్యాయురాలు అని, చదువు ఒక్కటే మహిళలకు ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ పూలే అన్నారు. సమాజంలో అసమానతలు తొల గించడమే లక్ష్యంగా అక్షర పోరాటం చేసిన ఆమె సేవలు స్ఫూర్తిదాయ కమని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, మేకలరాము యాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా వరుణ్ డెవలపర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

- కడ్తాల్ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ
- నాణ్యమైన సేవలు, నమ్మకంతోనే మంచి వ్యాపారం
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వరుణ్ డెవలపర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వనస్థలిపురంలోని కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు క డ్తాల్‌కు సంభందించిన కొత్త వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధిగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని కొత్త వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వరుణ్ డెవలపర్స్ సిఎండి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో వరుణ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో చేపడుతునన్న ప్రతిష్టాత్మకమైన కడ్తాల్ వెంచర్ కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. నాణ్యమైన సేవలు, నమ్మకంతోనే మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా ముందుకు సాగుతున్న వరుణ్ డెవలపర్స్ వారి రియల్ వ్యాపారాన్ని ఆయన అభినందిస్తు రియల్ రంగంలో వరుణ్ డెవలపర్స్ వారి సేవలు హర్షనీయమంటు కొనియాడారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటున్న వరుణ్ డెవలపర్స్ వారు అభినందనీయు లన్నారు. ఈ సందర్భంగా వరుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్‌నాయుడు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి ప్రథమ వార్షికోత్సవ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ డైరెక్టర్లు సుమలత, సంధ్య, ఆద్య, మానస, అర్జున్, కస్టమర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాన్ డబ్బాలు, కిరాణా షాపులలో పోలీసులు ఆకస్మిక తనిఖీ

## గంజాయిని అరికట్టడంపై కఠినంగా ఉంటాం – ఎస్సై హరీష్



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. చాక్లెట్లు అలాగే నిషేధిత సిగరేట్ల రూపంలో చిన్నపల్లల దగ్గర నుండి యువకుల వరకు గంజాయిని అలువాట్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎర్రగడ్డ సెక్టార్ ఎస్సై హరీష్ కిరాణా షాపులు అలాగే పాన్ డబ్బాల నిర్వహాకులను హెచ్చరించారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ప్రేంనగర్, ఛత్రపతి శివాజినగర్, ఆనంద్‌నగర్ కాలనీ తదితర బస్తీలలో ఉన్న కిరాణా షాపులు, పాన్ డబ్బాలలో సిబ్బందితో కలిసి ఎస్సైలు హరీష్ , జి.మల్లేష్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిత తనిఖీలు చేశారు. ఈ మేరకు గంజాయి ములాలు ఉండే అవకాశం ఉన్న చాకెట్లు, సిగరేట్లను సీజ్ చేసి సనత్‌నగర్ పీఎస్‌కు తరలించారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ గత కొంత కాలంగా గంజాయికి అలవాటు పడుతున్న యువకులు గొడవలు సృష్టించడం ఇతరులపై దాడికి పాల్పడుతున్న కేసులు ఎక్కువగా చూస్తున్నాము. గంజాయిని అరికట్టడంలో భాగంగా పీఎస్ పరిధిలో గంజాయి లభించడానికి అవకాశం ఉన్న ప్రతీ చోట ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్ దృష్టి సారించారు. ఇన్స్‌పెక్టర్ ఆదేశం మేరకు తనిఖీలు చేసి అనుమానకరంగా ఉన్న చాక్లెట్లు, సిగరేట్లను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన కాలనీ కార్యవర్గం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో వారి కార్యవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ అనిల్‌కుమార్, నాయకులు గంగం శివశంకర్, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, జె. లక్ష్మీనారాయణ, కదారి వెంకట్‌రెడ్డి, నాగరాజ్, వేణుగోపాల్, రామ్మోహన్, విద్యాసాగర్, మూర్తి, ఆదిత్య, కృష్ణచైతన్య, వినోద్‌కుమార్, రామూర్తి ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, కోటేశ్వరయ్య, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రావు, రాములు, ఫక్రుద్దీన్, చక్రధర్, రాజన్ పాల్గొన్నారు.

# మన్నె సుబ్రమణ్యాం సేవలు మరవలేనివి : ఎమ్మెల్యే మల్లారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్నె సుబ్రమణ్యాం సేవలు ప్రజలు మరవలేరని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగారం ఎంవిఆర్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సంతాప సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మన్నె సుబ్రమణ్యాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడిపి అధ్యక్షులు కందికంటీ అశోక్ కుమార్ గౌడ్,నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,నాయకులు టీజీకే మూర్తి,కొత్త రామారావు,సుంకర వెంకటేష్,రాములు యాదవ్,ముప్పు రాంరెడ్డి,నీరుకొండ సతీష్ బాబు,ఉమాశంకర్ గౌడ్,ముప్పు శ్రీనివాస్ రెడ్డి,కొండా జంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాసభకు మౌలాలి నుంచి ఆ పార్టీ నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి ఫూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌలీకర్ శైలేంధర్, సంతోష్ నాయుడు, గౌలీకర్ దినేష్ కుమార్,గణేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు పనుల పరిశీలన

## కార్పొరేటర్ సభిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శుక్రవారం కార్పొరేటర్ సభిహాగౌసుద్దీన్ న్యూ అల్లాపూర్‌లో రూ. 40 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, కేసీఆర్ నగర్‌లో రూ. 16 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఆమె పర్యటింటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో డివిజన్ పరిధిలోని బస్తీల్లో మంచి నీటి పైప్‌లైన్, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, గ్రేవ్ యార్డులు ఆధునాతన వసతులతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటి త్వరలోనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెల్లి వాటిని కూడా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమయంలో ఇంజనీరింగ్ విభాగం ఎఇ రంజిత్, వర్కుఇనస్పెక్టర్ వినాయకరావు, బీఆర్ఎస్ నాయకులు నజీర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అకుంఠిత దీక్షతో స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే

## తెలుగు వర్సిటీ విసి ఆచార్య నిత్యానందరావు




నిజాంపేట్ మేజర్ న్యూస్: భర్త జ్యోతిబాపూల్ ప్రోత్సాహంతో విద్యను నేర్చుకుని అనేక అవమానాలకు గురై అకుంఠిత దీక్షతో స్త్రీ విద్యాభివృాఎద్ధికి కృా ఎషిచేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయిని గుర్తించి ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయు దినోత్సవంగా ప్రకటించడం ఎంతో ముదావహమని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. శుక్రవారం తెలుగు వర్సిటీలోని విధ్యాత్మిక భవన ప్రాంగణంలో నెలకొల్పిన సావిత్రి బాయిపూలే విగ్రహానికి పుష్పమాలను సమర్పించి 194వ జయంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన అభ్యుదయవాది సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. దేశంలోని ఆడబిడ్డల చదువుకు శ్రీకారం చుట్టి అనేక మంది మహిళలకు చదువు నేర్పిన ఆదర్శ మహిళే కాకుండా తొలి మహిళా ఉపాధ్యాయినిగా నిలిచిన సావిత్రిబాయి పూలేను సమాజం మరవదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖాధిపతి డా. రతశ్రీ, కాంచనపల్లి గోవర్ధన్ రాజు, నవ్యశాఖాదిపతి డా. వనజా ఉదయ్, వివిధ విభాగాల అధ్యాపకులు పెద్ద ఎత్తున విద్యార్థిణులు పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులు సమర్పించారు.

# ఐఐఐడీ వేడుకల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు

## మొదటి బహుమతి కైవసం ట్రోఫీతో పాటు నగదు పురస్కారం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐ డీ) హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను, సృాఎజనాత్మకతను సగర్వంగా ప్రదర్శించి పలువురు మన్ననలను అందుకున్నారు. ప్రఖ్యాత డిజైనర్ గీత బాలకృాఎష్ణన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు నివుణులు ఉత్సాహంగా పాల్గొని, హైదరాబాద్ లోని డిజైన్ కమ్యూనిటీ ఐక్యతను చాటిచెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా, అధ్యాపకులు అభిషేక్ కుమార్ సింగ్, స్నిగ్ధా రాయ్ లతో పాటు విద్యార్థులు అనుశ్రీ కలకుంట్ల, భవ్యరెడ్డి, సూర్యకుమారి తదితరులు ప్రాతినిధ్యం వహించారు. ప్రాథమిక దశలోనే అత్యంత ప్రతిభ కనబరిచిన భవ్యరెడ్డి, స్నిగ్ధ రాయ్ బృాఎందం, ప్రతిష్టాత్మక తుది పోటీకి చేరుకుని మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలుగా ట్రోఫీతో పాటు పది వేల రూపాయల నగదు పురస్కారాన్ని వారు అందుకున్నారు. ఐఐఐడీ వ్యవస్థాపక దినోత్సవం ఇంటీరియర్ డిజైన్ కమ్యూనిటీలోని అసాధారణ మైన ప్రతిభకు నిదర్శనంగా నిలవడమే గాక, గీతం యొక్క విజయాలు ప్రముఖంగా నిలిపాయి. ఇందులో పాల్గొన్న వారందరూ ప్రదర్శించిన అంకితభావం, సృాఎజనాత్మకత,ఆవిష్కరణలు, ఇంటీరియర్ డిజైన్ లో స్నేహం, శ్రేష్ఠత స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ కార్యక్రమం గీతం, విస్తృాఎత డిజైన్ కమ్యూనిటీ మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేయడమే గాక, ఇంటీరియర్ డిజైన్ విద్యలో సృాఎజనాత్మకత,శ్రేష్ఠతను పెంపొందించడంలో విశ్వవిద్యాలయ తిరుగులేని నిబద్ధతను చాటి చెబుతోంది.

# అజ్ఞానపు చీకటి బ్రతుకుల్లో విజ్ఞాన జ్యోతిని వెలిగించిన అపర సరస్వతి సావిత్రిభాయి ఫూలే

## పాత ఆల్వాల్, అంబేడ్కర్ నగర్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ఆల్వాల్, మేజర్ న్యూస్ : మాత సావిత్రి భాయి వూలే 194 వ జయంతి సందర్భంగా పాత ఆల్వాల్ అంబేద్కర్ నగర్ కాలనీ లో అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం,గద్దర్ అభిమానుల సం ఘం,జజ్జనక కళా మండలిల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.. భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు. పిడిత ప్రజలు ముఖ్యగా స్త్రీల అభివృాఎద్ధికి కృాఎషి చేసిన తొలితరం మహిళ ఉద్యమా కారిణి, అని,ఆమె 9వ ఏటా 12 ఏండ్ల మహాత్మ జ్యోతిభా వూలేను 1840 లో వివాహమాడిది. నిరక్షరాస్యులు గా ఉన్న ఆమెకు భర్త జ్యోతిభా వూలే మొదటి గురువు.భర్త జ్యోతిభా వూలే ప్రోత్సహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యా శంచేసి విద్యవంతురాలైందని తెలిపారు..1848లో భర్త వూలేతో కలసి పిడిత కులాల బాలికలకోసం వూణేలో మొదటి పాఠ శాలను



ప్రారంభించిది.అలాంటి ఉ న్నతమైన మహిళా మూర్తి యొక్క జీవిత చరిత్రను ప్రతి విద్యార్థినీ, విద్యార్డులకు తెలియజేయు భాద్యత మన భారతదేశ ప్రజలందరికి ఉన్నద ని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో జి.రాజయ్య, సి.యల్. క్రిష్ణ,శివశంకర్, బాలమల్లేష్,నాగేశ్వర్ రావు,రవి, రైల్వే బాలరాజ్, టి.ఎమ్. క్రిష్ణ, లక్ష్మి, చందర్, ఐలయ్య, ఎల్లమ య్య, ముత్యాలు, శకుంతల నాయు డు,వెంకటేష్ ,ఆంజనే యులు, రమేశ్,బ్రహ్మచారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన యువ సంఘం ప్రతినిధులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హిమాచల్ ప్రదేశ్లోని హమీర్పూర్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి), తెలంగాణాలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మానూ) హైదరాబాద్కు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ సంఘం ఫేజ్ 5 ప్రతినిధులు గురువారం రాజ్భవన్ను సందర్శించి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. ఎక్ భారత్ శ్రేష్ఠ భారత్(ఈబీఎస్బీ) పథకంలో భాగంగా ఈ పర్యటన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించింది. భారతదేశ విభిన్న ప్రాంతాల మధ్య ఐక్యతను, పరస్పర అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యువ సంఘం కార్యక్రమం దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువ నివుణులకు పర్యాతన్(పర్యాటకం), పరంపర(సంప్రదాయాలు), ప్రగతి(అభివృాఎద్ధి), పరస్పర సంపర్క్ (ప్రజలు-ప్రజల మధ్య అనుసంధానం), ప్రోద్యోగికి(టెక్నాలజీ) ఈ ఐదు విస్తృాఎత రంగాలలో అవగాహనకు వీలు కలిపిస్తుందని నోడల్ ఆఫీసర్ డాక్టర్ పరమ సింగ్ అన్నారు.



## శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం 125 గాజులరామారం డివిజన్ శ్రీ చిత్తారమ్మా దేవి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కోరినకొర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులతో పూజలందుకుంటున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ప్రతీయేటా హైదరాబాద్ నగరంలోని నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో గ్రామ దేవతల జాతరలకు పెద్దపీట వేస్తూ అంగరంగ వైభవంగా రాష్ట్రవ్యాప్తంగా జాతరలు నిర్వహించామని అన్నారు. ఇందులో భాగంగానే మేడారం సమ్మక్క - సారక్క జాతర, నాగోబా జాతర లకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రత్యేకమని స్వర్ణోత్సవ వేడుకలలో ముఖ్యంగా జాతర నిర్వహించే ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాటు, టెంపరరీ టాయిలెట్లు వంటి సదుపాయాలను ఏర్పాటుచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు, వురోహితులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, జిహెచ్ఎంసీ ఈఈ కిష్టప్ప, ఎస్ఐ ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గన్ ఫౌండ్రీలోని పలు బస్తీల్లో డ్రైనేజీ లైన్ల పరిశీలన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇస్సామియా బజార్, కోమటి బస్తి, చాదర్ఘాట్ మెయిన్ రోడ్ ,టీవీ హోటల్, మజీద్ గల్లి ప్రాంతాలలోని డ్రైనేజీ లైన్లను జలమండలి అధికారులతో కలిసి బిజెపి నాయకులు ఓం ప్రకాష్ శుక్రవారం పరిశీలించారు. ఇటీవల టీవీ హోటల్ వద్ద నిర్మించిన నూతన వంద మీటర్ల నూతన డ్రైనేజ్ లైన్తో ఆ ప్రాంతంలో ఉన్న మురుగునీటి సమస్యకు పరిష్కారము లభించిందని తెలిపారు. అంతేకాకుండా కోమటి బస్తి ప్రాంతంలో ఉన్న స్వీట్ షాప్ వ్యర్థాల తో డ్రైనేజీ నిరంతరం పొర్లుతుండడంతో యజమానితో మాట్లాడి షాపును తరలించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో నెలకొని ఉన్న అస్తవ్యస్త డ్రైనేజీతో , ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొండడంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జలమండలి, సీవేరేజ్ అధికారులకు ఆయన సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజ్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ ఆదేశాల మేరకు ఓం ప్రకాష్ అధికారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## 36 లక్షల వ్యయంతో కల్వర్ట్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ వెంకటావురం డివిజన్ భూదేవి నగర్ గుడిసెలా వద్ద కల్వర్ట్ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ సభితా అనిల్ కిశోర్ తో కలసి మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూదేవినగర్ లోతట్టు ప్రాంతం కావడం తో వర్షాకాలం వరదలు వచ్చి ముంపుకు గురవ్వడమే కాక ఇక్కడ ఉన్న మురుగునిటీ కాల్వ బయటికి ఉప్పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్న కార్పొరేటర్ వివరించారని ఈ మురుగునిటీ కాల్వ పై కల్వర్ట్ ఏర్పాటుకు 36 లక్షల వ్యయం తో నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్ రావు, బి. ఆర్. ఎస్. నాయకులు దేవయ్య గౌడ్, నరేష్, సుర్య, ప్రభాకర్, జాందార్,జనార్దన్, లోకేష్, శ్రీనివాస్, సతీష్, రాము, రాజు, సురేష్, సదానంద్, మనోజ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## కేవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం శేరిలింగంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి వూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి వూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి వూలే ఆదర్శ విప్లవ స్త్రీ మూర్తి అని అన్నారు. సావిత్రిబాయి వూలే ,మహాత్మజ్యోతి రావు వూలే ఇద్దరు కూడా తరాలకు కాకుండా భవిష్యత్తు తరాల కూడా ఎప్పటికీ వారు స్ఫూర్తి ప్రదాతలే అని వారు కొనియాడారు.బ్రాహ్మణులను వ్యక్తులుగా వ్యతిరేకించలేదని గ్రహించాలని అన్నారు .కులాలకు అతీతంగా ప్రతి ఒక్క మనిషిని వారి ప్రేమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సి.శోభన్. సిఐటియు మండల కార్యదర్శి కృాఎష్ణ, రేణుక, లక్ష్మమ్మ ,నిర్మల, పాత్రికేయులు సదా నరేష్ శ్రీను ,రాజేష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం పోరాడదాం : రాథోడ్ సంతోష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో వివక్ష లేని సమాజం కోసం పోరాడదామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ 1852 లోనే మహిళా మండలిని స్థాపించి బాలికలకు ఉచిత విద్యను అందించారని అన్నారు. అడుగడుగునా వివక్ష అణచివేత సనాతవాదుల దాడులను ఎదుర్కొని 1873లో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి వితంతువులకు పునర్వివాహాన్ని జరిపి, ఆనాడే సమ సమాజానికి పునాదులు వేసిందని అన్నారు. ఉత్తర భారత దేశంలో కలరా ప్లేగు వ్యాధులు విజృంభించినపుడు ప్రజలకు సేవలు చేశారని అన్నారు. బాలికలు వితంతువుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని అందుకోసం నాటి సనాతన సాంప్రదాయ వాదులను ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారని కొనియాడారు. తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే మరణించినప్పటికీ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ బాలికలు, మహిళలు, అనాధల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. సావిత్రి బాయి స్ఫూర్తితో బాలిక విద్య కోసం పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని అట్టడుగు ప్రజలందరికీ విద్య అందే వరకు పోరాడాలని కొనసాగిస్తామని, ఆధునిక కాలంలో కూడా లింగ వివక్ష ఇంకా కొనసాగుతున్నదని అన్నారు. ఈ వివక్షకు వ్యతిరేకంగా సామాజిక పోరాటాల ద్వారా వివక్ష లేని సమాజం కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, శ్రీకాంత్, కర్ణాకర్, శ్రీనివాస్, భూపతి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమం పవర్ ప్రాజెక్ట్స్ కార్వీ డేటా మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ కొనుగోలు చేసింది – కట్టా సీతారాం రెడ్డి, అన్నుమన్ మోదుగు రెడ్డి

హైదరాబాద్ న్యూ సిటీ బ్యూరో; సంగమం పవర్ ప్రాజెక్ట్స్ ప్రాజెక్టకు ఇన్నోవేషన్ను స్వాక్షిస్తుంది మరియు వాటాదారులకు విలువను అందిస్తుంది అని ప్రమోటర్లు సీతారాం రెడ్డి మరియు అన్నుమన్ మోదుగు రెడ్డి తెలియపరిచారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) కార్వీ డేటా మేనేజ్మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (కే డి ఎస్ ఎం ఎల్) మరియు కార్వీ ఇన్నోటెక్ లిమిటెడ్ (కేఐటీఎల్) మరియు కార్వీ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్లను కలిగి ఉన్న దాని ముఖ్య అనుబంధ సంస్థలను కొనుగోలు చేయడానికి సంగమం పవర్ ప్రాజెక్ట్స్ సమర్పించిన రిజల్యూషన్ ప్లాన్ను ఆమోదించింది. సంగమం పవర్ ప్రాజెక్ట్స్ ప్రమోటర్లు కట్టా సీతారాం రెడ్డి మరియు అన్నుమన్ మోదుగు రెడ్డి నేతృత్వంలో ఉంది. సంగమం పవర్ ప్రాజెక్ట్స్ 2008 నుండి పునరుత్పాదక శక్తికి అగ్రగామిగా ఉంది, సోలార్, హైడ్రో మరియు పవన శక్తిలో ప్రత్యేకత కలిగి ఉంది. సంగమం ప్రాజెక్టుల ద్వారా ఈ వ్యూహాత్మక సముపార్జన గ్వాలియర్లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్చే ప్రశంసించబడింది.



# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

### –కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నాణ్యత ప్రమా ణాలకనుగుణంగా రోడ్డు నిర్మాణ పనులు చేప ట్టాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబి కానగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పను లను వేగవంతం చేశానని చెప్పారు. ముఖ్యం గా రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించి ఆ పనుల ను చక చక్కగా పూర్తి చేస్తున్నామన్నారు. ఆయా పనులను నాణ్యత పాటిస్తూ సాధ్య మైనంత త్వరగా పూర్తి చేసి, ప్రజలకు విని యోగంలోకి తీసుకుని వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా సిఎం రేవంతరెడ్డిని అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నేత సత్యం శ్రీ రంగం నియోజకవర్గలో ఉన్న పలు సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డికి వివరించి పరిష్కరించాలని కోరారు.

# ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్ జన్మదిన వేడుకలు



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజుల రామారం డివిజన్ హెచ్ఎఎల్ కాలనీలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలు వారి నివాసం నందు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్వకేట్ కమలాకర్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలియజేసిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు వారు దానం నాగేందర్‌ను ఆయన నివాసంలో కలిసి, శాలువా కప్పి 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం అందరికీ మంచి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని, దాంతో ప్రజలకు ఎంతో మేలు జరగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే దానంను కలిసిన వారిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, చిలకల వెంకటేశ్వర్‌రావు, జి.శ్రీనివాస్ (సోమ), రవికుమార్, అప్పల నాయుడు, నటరాజ్ తదితరులున్నారు

# ఘనంగా 'హబీబుద్దీన్' జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్య క్షుడు హబీబుద్దీన్ జన్మదిన వేడుకను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తన బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు, బీఆర్ఎస్ నాయకులు ఆనందోత్సా హాల నడుమ కేక్ కట్ చేశారు. మౌలాలికి చెందిన మహ్మద్ షరీఫ్, మహ్మద్ సాధిక్ , షౌకత్ , బాబు, అక్బర్ బాషా, మహ్మద్ జైను ద్దీన్,మహ్మద్ జాహేర్, ఎంఎ ఖయ్యూమ్, అజీ ముద్దీన్,ఎండి అసిఫ్ తదితరులు ఆయనను కలిసి జన్మదిన్ ముబారక్ తెలియజేశారు. స్థానిక మదర్ సా పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హబీబుద్దీన్ మాట్లా డుతూ.. మీ అందరి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి బూత్ కమిటి అధ్యక్షుల సమావేశం

### హాజరైన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, సామ రంగారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్‌లు హాజరై పార్టీ పటిష్టత, బూత్ కమిటి ల నిర్వహణపై పలు సూచనలు చేశారు.



# దేవాలయాల విముక్తి కోసం విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆధీనంలో ఉన్న హిందూ దేవాలయాలను విముక్తి చేసేందుకు విశ్వహిందూ పరిషత్ కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. హైందవ శంఖారావం పేరుతో జనవరి 5న విజయవాడలో భారీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా హిందూ దేవాలయాల ఆస్తులు, ఆదాయంపై ప్రభుత్వ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విశ్వహిందూ పరిషత్ పిలువునిచ్చింది.

**హిందువులపై వివక్షపై ప్రశ్నలు:** విశ్వహిందూ పరిషత్ నేతలు మాట్లాడుతూ, మసీదులు, చర్చిలు తమ స్వాధీనంలో ఉంటే, హిందూ దేవాలయాలు మాత్రమే ప్రభుత్వ అధీనంలో ఎందుకు ఉండాలి? అంటూ ప్రశ్నించారు. సెక్యులరిజం అంటే అన్ని మతాలకూ సమాన గౌరవం ఇవ్వాలని, కానీ హిందువులపై జరుగుతున్న వివక్ష ఆమోదయోగ్యం కాదని వారు తెలిపారు.

**ఆస్తుల దోపిడీపై ఆగ్రహం:** దశాబ్దాలుగా హిందూ దేవాలయాల ఆస్తులు ఎండోమెంట్ పేరుతో ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని విశ్వ హిందూ పరిషత్ ఆరోపించింది. ఆలయ భూములను లీజు పేరిట బినామీ వ్యక్తులకు కట్టబెట్టడం, ఇతర మతస్తులకు మదరు వ్యవహారాలను కల్పించడం హిందూ భక్తుల మనోభావాలకు ద్రోహం చేస్తోందని వెల్లడించారు.

**రాజకీయాలపై విమర్శలు:** ఎండోమెంట్ శాఖ అధికారుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విశ్వ హిందూ పరిషత్ దేవుడి సొమ్ముతో రాజకీయ లబ్ధి పొందడం, అన్యమతస్తులను దేవాలయ బోర్డుల చైర్మన్లుగా నియమించడం హిందూ సంప్రదాయాల పట్ల అవమానం అని పేర్కొన్నారు.

**హైందవ శక్తి ప్రదర్శనకు పిలువు:** ప్రజలు, భక్తులు, అన్ని కులాలు, ప్రాంతాలకు అతీతంగా హైందవ శక్తిని ప్రదర్శించేందుకు ముందుకు రావాలని వి.హెచ్.పి కోరింది. హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనాన్ని ముగించి, దేవాలయాల నిర్వహణ భక్తుల చేతుల్లోనే ఉండాలని వారు డిమాండ్ చేశారు.

**సభకు భారీ సమీకరణ:** జనవరి 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభకు లక్షలాది మంది హిందువులు తరలిరావాలని విశ్వహిందూ పరిషత్ ఆహ్వానం తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా హిందుత్వం, హైందవ స్వాభిమానం సంరక్షణకు కీలక అడుగు వేయాలని ప్రతిజ్ఞ చేశారు.

**విశ్వహిందూ పరిషత్ సందేశం:** ఇంకెంత కాలం హిందువుల దేవాలయాలను బందీగా ఉంచుతారు? దేవాలయాల ఆదాయం, ఆస్తులు భక్తులకే చెందాలి. హిందూ దేవాలయాలను విముక్తి చేయాలన్న మా ఆందోళనలో ప్రతి హిందువు భాగస్వామ్యం కావాలి అని విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రసార ప్రముఖ పగుడాకుల బాలస్వామి తెలిపారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో మరో వెయ్యి పడకలు పెంపునకు తగిన చర్యలు చేపడుతున్నాం-డా రవికుమార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రెడ్హిల్స్‌లోని ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రిలో మరో వెయ్యి పడకల పెంపుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ తెలిపారు. ఇక్కడి ఆసుపత్రికి తెలుగు రాష్ట్రాలనుంచి ప్రతి రోజు పెద్ద సంఖ్యలో రోగులు తరలివస్తున్నారని,రోగుల తాకిడిని తట్టుకునేందుకుగాను మరో వెయ్యి పడకలు పెంచేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశ,విదేశాలకు చెందిన మహిళలుకూడ తమ ఆసుపత్రికివిచ్చేసి,వైద్య సేవలు పొందుతున్నారని ఆయన చెప్పారు. రోగుల ఆరోగ్యాల పరిరక్షణకు 24 గంటలు రోగులకు 40 మంది వైద్యులతో మెరుగైన వైద్యాన్ని అందస్తున్నామన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో పడకల పెంపుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహాలు ఆసుపత్రి అభివృద్ధికి, ఉద్యోగ ఖాళీలను భర్తి చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డా. రవికుమార్ ప్రత్యేకంగా అందరికి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

## గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తలారీ మల్లేశ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఖానాపూర్‌కు చెందిన రాజేందర్‌నగర్ మాజీ ఎం.పి.పి. తలారి మల్లేశ్ ముదిరాజ్ ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ తలారి మల్లేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ తనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారిని,రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు,ప్రజా ప్రతినిధులను,సంబంధిత ఉన్నతాధికారులకు ,కమిటీ సభ్యులందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తలారి మల్లేశ్ ముదిరాజ్ తెలిపారు. గుడిమల్కాపూర్ మార్కెట్‌కు వచ్చే రైతుల సంక్షేమానికి,మార్కెట్ కమిటీ ఆదాయం పెంపుకు,రైతులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనకు శక్తివంచన లేకుండా పాటుపడతానని నూతన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.

# ప్రముఖులకు బండారి కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు







హైదరాబాద్, మేజర్న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్ శుక్రవారం మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, జాతీయ బిసి అధ్యక్షులు-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్ధి వి. నవీన్‌యాదవ్‌లను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు బొట్టు శ్రీను, డి. వెంకట్, జి. వెంకట్, సదాశివ, గిరిధర్ వర్మ, అభి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డిని శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ అధ్వర్యంలో పలువురు కాంగ్రేస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడమటీ మల్లారెడ్డి,బాబురావు,సంతోష్ చారి,సురేందర్ రెడ్డి,సత్య నారాయణ,శ్రీహరి తదితరులు పాల్గోన్నారు......

## మహిళ భవన్‌ను ప్రారంభించిన పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు శంభీపూర్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనంను శుక్రవారం పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి క్రిష్ణ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ రోజున ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, సీఈఓ మంజుల, ఆర్.పిలు లక్ష్మి, రాణి, స్వరూప, ఆది లక్ష్మి, ఉమారాణి, మల్లీశ్వరి, గ్రామస్తులు పుష్పమ్మ, వరలక్ష్మి, స్రవంతి, లత, లావణ్య, దమయంతి, అనితా, జ్యోతి, మహిళామణులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో శుక్రవారం బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నూతన క్యాలెండర్ ను మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్, హైదరాబాద్ డీసీసీబీ డైరెక్టర్ మిద్దెల బాలరెడ్డి, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేష్ యాదవ్, కార్యదర్శి సయ్యద్ అసదుల్లా, పాక్స్ డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి, దప్పు కిష్టయ్య, అర్కల జీతయ్య శ్రీనివాస్ యాదవ్, మోహన్ నాయక్, ఇంద్రసేన రెడ్డి, యాదయ్య, వెంకట్రాం సతీరెడ్డి, అటెండర్ జితయ్య, నాయకులు బైండ్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి నూతన సంవత్సర క్యాలండర్‌ను అందజేసిన రిధేష్ జాగిర్దార్-జస్‌మత్ పటేల్.....




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీజగన్నాథ్ మఠ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మను ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,జస్‌రాజ్ శ్రీశ్రీమల్,మురళిమనోహర్ పల్లోడ్‌లుకల్సి నూతన సంవత్సరం క్యాలండర్‌ను అందజేసి,నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.



ఎర్రగడ్డ. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సిర్ర ఆనంద్ కుమార్ నియమితులు అయ్యారు. ఈ మేరకు యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్ష్యులు ఎంఏ వజీర్ శుక్రవారం ఆనంద్ కుమార్‌కు నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష్యులు కళ్యెం శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు సతీష్ , అనంత్ రెడ్డి, రామకృష్ణ రాజు, అజీం లు పాల్గొన్నారు.

## చార్ కమాన్ స్వర్ణకార యూనియన్ భవనంలో సోమవారం ఎలక్షన్ సమావేశం - ఎన్నికల ప్రధాన అధికారి దుబ్బాక కిషన్ రావు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; చార్కమాన్ స్వర్ణకార యూనియన్ నాయకులు మరియు సభ్యులు ఎంతో సంతోషించాల్సిన విషయము అని ప్రధాన ఎన్నికల అధికారి, మరియు అదోక్ కమిటీ చైర్మన్ దుబ్బాక కిషన్ రావు తెలియపరిచారు. కోర్ట్ ఆర్డర్ ను గౌరవించి అందరూ అవరోధాలకు తావు లేకుండా చార్కమాన్ స్వర్ణకారా యూనియన్ ఎన్నికలు జరువుకుందామని కోరారు. కావున చార్కమాన్ స్వర్ణకార యూనియన్ నాయకులు అందరి సమక్షంలో సోమవారమూ సాయంత్రం 6.00 గంటలకు చార్కమాన్ స్వర్ణకార భవన్లో సమావేశము జరిపి మిగిలిన ప్రక్రియ అనగా నామినేషన్స్ పర్వము మరియు ఎన్నికలను జరుపూటకు క్రొత్త కరపత్రము విడుదల చెయ్యడానికి నిర్ణయిస్తామని పేర్కొన్నారు. చార్ కమాన్ స్వర్ణకార యూనియన్ అందరూ పాల్గొని యూనియన్ ఎలక్షన్ ను సదా విధంగా జరిపే దానికి సహకరించాలి అని ప్రధాన ఎన్నికల అధికారి దుబ్బాక కిషన్ రావు పిలువునిచ్చారు.